**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది:29.03.2026** **సమయం:13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న సవాళ్లను సమిష్టిగా ఎదుర్కోవల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజలకు విజ్నప్తి చేశారు.
2. మంచిర్యాల జిల్లా ముదిగుంట గ్రామంలో ప్రజలు సంఘటితంగా నీటి సమస్యను దూరం చేసుకున్నారని, తద్వారా అక్కడ భూ గర్భ జలాలు పెరిగాయని మన్ కీ బాత్ లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు.
3. మై భారత్ పోటీల్లో సూర్యాపేటకు చెందిన కోట్ల రఘువీర్ రెడ్డి రైతుల సంక్షేమంపై రాసిన వ్యాసం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి మన్ కీ బాత్ లో ప్రస్తావించారు.
4. కాళేశ్వరం అక్రమాల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.
5. యువత ఆరోగ్యంతోనే ఫిట్ ఇండియా సాధ్యమని ఈరోజు జరిగిన "యువ భారత్ రన్" లో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.

…………………………………………………………………….

**మన్ కీ బాత్**

ఎంకెబి సామూహికంగా ఎదుర్కొందాం

ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న సవాళ్లను మనమంతా సామూహిక శక్తితో వాటిని ఎదుర్కోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజలకు విజ్నప్తి చేశారు. ఇది దేశంలోని

140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన అంశం కాబట్టి ఎవరూ దీనిని రాజకీయం చేయకూడదని సూచించారు. ఈ విషయంలో వదంతులు ప్రచారం చేసేవారు దేశానికి చాలా నష్టం కలిగిస్తున్నారని, ఈ పుకార్ల మాయలో దేశ ప్రజలు పడవద్దని కోరారు. ప్రధానమంత్రి తన మనసులోని మాటను ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం 132వ సంచిక ఈ ఉదయం ఆకాశవాణిలో ప్రసారం అయ్యింది. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి రెండు అంశాలను ఈ మన్ కీ బాత్ లో ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ..

**బైట్ - ఎంకెబి సామూహికంగా ఎదుర్కొందాం**

ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి అందుతోన్న సహకారం, గత దశాబ్ద కాలంగా దేశంలో పెరిగిన సామర్థ్యం కారణంగా భారతదేశం ఈ పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి చెప్పారు.

........NSD

**ఎంకెబి జల సంరక్షణ, మంచిర్యాల జిల్లా ముదిగుంట**

'జల్ సంచయ్ అభియాన్' ప్రజల్లో చాలా అవగాహనను పెంచిందని, ఈ ఉద్యమం ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల కృత్రిమ నీటి సేకరణ నిర్మాణాలు తయారయ్యాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మన్ కీ బాత్ లో చెప్పారు. అమృత్ సరోవర్ అభియాన్ కింద దేశవ్యాప్తంగా 70 వేల అమృత సరోవరాలు ఏర్పాటు అయ్యాయన్నారు. తెలంగాణలోని మంచిర్యాల జిల్లా ముదిగుంట గ్రామంలో కూడా ప్రజలు సంఘటితంగా నీటి సమస్యను దూరం చేసుకున్నారని, గ్రామంలోని 400 కు పైగా కుటుంబాలు తమ ఇళ్ల ఆవరణల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రస్తావించారు.నీటి సంరక్షణను ముదిగుంట గ్రామస్తులు ప్రజా ఉద్యమంగా మార్చారని, దీంతో భూగర్భజల మట్టం

మెరుగుపడిందన్నారు. అంతే కాకుండా కలుషిత నీటి వల్ల కలిగే వ్యాధులు గణనీయంగా తగ్గడం హర్షణీయమని అన్నారు.

**బైట్ - ఎంకెబి ముదిగుంట**

**.......పిటిసి, మంచిర్యాల**

**ఎంకెబి మై భారత్, తెలంగాణ వాసి**

దేశ యువత శక్తి దేశ నిర్మాణంతో అనుసంధానమైతే గొప్ప సహకారం లభిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. దేశ నిర్మాణ బాధ్యతలో "మై భారత్ సంస్థ" గొప్ప భూమికను నిర్వహిస్తోందన్నారు. దేశ యువతను అనేక పాజిటివ్ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసిందన్నారు. "బడ్జెట్ క్వెస్ట్ క్విజ్" లో దేశవ్యాప్తంగా 12 లక్షల మంది యువతీ యువకులు పాల్గొన్నారన్నారు. ఆ తర్వాత సుమారు ఒక లక్ష 60 వేల మంది యువతీ యువకులను వ్యాస రచన పోటీకి ఎంపిక చేసినట్లు ప్రధానమంత్రి చెప్పారు. తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన కోట్ల రఘువీర్ రెడ్డితో సహ ఉత్తరప్రదేశ్, బీహార్ లకు చెందిన మరో ఇద్దరు రైతుల సంక్షేమానికి సంబంధించిన అంశంపై వ్యాసాలు రాశారని ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించారు.

**బైట్ - ఎంకెబి కోట్ల రఘువీర్ రెడ్డి**

అనేక అంశాలపై యువత రాసిన వ్యాసాలు వారి లోతైన ఆలోచనాధోరణులకు అద్దం పడుతున్నాయన్నారు. ఈ అభిప్రాయాలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని ప్రధానమంత్రి అన్నారు.

.......పిటిసి, సూర్యాపేట

**ఎంకెబి జ్ఞాన భారతం సర్వే**

మన గొప్ప సంస్కృతి, వారసత్వాలకు సంబంధించి దేశవ్యాప్తంగా ఉన్న లిఖిత ప్రతులను గురించి సమాచారాన్ని క్రోడీకరించే "జ్ఞాన భారతం సర్వే"లో భాగస్వాములు కావాలని ప్రధానమంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. జ్ఞాన భారతం యాప్ ద్వారా ఈ సర్వేలో

పాల్గొనవచ్చని, ఏదైనా లిఖిత ప్రతి ఉంటే ఆ ఫోటోను జ్ఞాన భారతం యాప్ లో అప్ లోడ్ చేయాలని కోరారు. లిఖిత ప్రతులకు సంబంధించిన సమాచారం ఉన్నా ఆ వివరాలను యాప్ లో నమోదు చేయాలని నరేంద్రమోదీ సూచించారు.

**బైట్ - ఎంకెబి జ్ఞాన భారతం**

అరుణాచల్ ప్రదేశ్‌లోని నామ్సాయికి చెందిన చావో నంతిసింధ్ లోకాంగ్ తాయ్ లిపిలో ఉన్న లిఖిత ప్రతులను, అమృత్ సర్ కు చెందిన అమిత్ సింగ్ రాణా గురుముఖి లిపిలో ఉన్న రాత ప్రతులను షేర్ చేశారని ప్రస్తావించిన ప్రధానమంత్రి.. ఇవి మన మహోన్నత సిక్కు పరంపర, పంజాబీ భాషతో అనుసంధానమైన లిపి అన్నారు.

**ఎంకెబి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన**

ప్రపంచం వాతావరణ మార్పుల వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో పరిష్కారాలు ఎప్పుడూ దూరంగా ఉండవని ప్రధానమంత్రి అన్నారు. 'పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన' ప్రభావం దేశంలోని ప్రతి మూలలోనూ కనిపిస్తోందన్నారు. ఈ పథకం ప్రయోజనాలు ఈశాన్య భారతదేశంలోకి విస్తరించాయన్నారు. త్రిపురలోని రియాంగ్ ఆదివాసీ తెగ వారు నివాసముండే కొన్ని గ్రామాల్లో సోలార్ మినీ గ్రిడ్ కారణంగా వెలుగు వచ్చిందన్నారు. దీంతో ఆ గ్రామాల సామాజిక జీవన విధానం మారిపోయిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

**బైట్ - సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన**

ఈ సౌరశక్తి విప్లవంలో అందరూ పాలుపంచుకోవాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ఇతరులను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు.

......NSD

**ఎంకెబి మంచిర్యాల జిల్లా**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట గ్రామంలో వంద శాతం ఇంకుడు గుంతల నిర్మాణం గురించి ఈ రోజు ప్రధాన మంత్రి మన్ కీ బాత్ లో ప్రస్తావించడంతో అధికారులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులందరూ ఒకేచోట మన్ కీ బాత్ ను విన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ...

**బైట్ – అడిషనల్ కలెక్టర్**

**ముదిగుంట సర్పంచ్ ఆకుల రవికుమార్ మాట్లాడుతూ...**

**బైట్ - సర్పంచ్**

......మంచిర్యాల

మన్ కీ బాత్ స్పందన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనలను తెలియజేశారు.

**BYTES ......**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పున: ప్రసారమవుతుంది.

**రేవంత్ అసెంబ్లీ**

కాళేశ్వరం అక్రమాల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈరోజు అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గతంలో ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి కూడా ఈ కేసులో బాధ్యుల గురించి ప్రస్తావించారని గుర్తు

చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఓ ప్రైవేటు ఫ్యాక్టరీ యజమానులను బెదిరించిన అంశంపై హౌస్ కమిటీ వేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

......డెస్క్

**రస్**

యువత ఆరోగ్యంతోనే ఫిట్ ఇండియా సాధ్యమని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. రాబోయే 25 ఏళ్లలో భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో యువత పునర్నిర్మాణం, భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు.

**బైట్ - కిషన్ రెడ్డి**

.......పిటిసి, హైదరాబాద్